
మురారి




వాన రాకడ—ప్రాణం పోకడ ఎవరికీ తెలియదంటారు పెద్దలు. ఐతే మారావుగాడి విషయంలో కోపంరాకడ, ప్రేమపోకడ ఎలా ఎప్పుడు ఎక్కడ జరుగుతుందో ఎవర్కైనా చెప్పగలరా? అని ఒక లక్ష రూపాయలు కనుక పందెంవేస్తే నేను లక్షాధికారిని కావటం నిజం.


అస లింతకూ ఏం జరిగిందంటే...... రోహిణీ కార్తె ఎండలుదంచేస్తూంటే మా రావుగాడు చల్లగాలికని రోడ్డుప్రక్క వాళ్ల చావిటి ముందున్న వేపచెట్టుక్రింద అలవాటుగా వారి తాతగారు నడు కొనే మంచంమీద కొంచెం నడుంవాల్చాడు. అప్పుడే కాస్త కునుకుపడదామా, కాస్త వేచిచూద్దామా అని ఆలోచిస్తూంటే కాళ్లపట్టాలకున్న గజ్జలు గలగలమంటూ కరణంగారి కామాక్షి అటే వచ్చింది. వచ్చిందిపో! మనవాడి గుండెలో ఆ గుబులు పుట్టించట మెందుకో! పుట్టించిందిపో! చల్లగా రెండుమాటలు చెప్పి, ఆ గుబులుమాపి పోగూడదు! లేదుపో! ఒక్క క్రీగంటిచూపు. కాదుపో! ఒక్క చిరునవ్వునన్నా ప్రసాదించాలా; అదేమీ లేదే! పైగా ముక్కు, మూతి ముప్పై ఆమడలు వంకరలు త్రిప్పి నీవంటే నాకేమి లెక్కన్నట్లు వెక్కిరించి నడిచిపోతుంది! ఆవిడ పోయింది పో! ఆ దెబ్బకు మనవాడికి పుట్టిన స్వేదబిందువులు ఆ మలయా నిలుడైనా కాస్త చల్లార్చకూడదో! పైగా ఆ నల్ల కాకిగోల. అంతలావు చెట్టుక్రింద మనవాడు ఆక్రమించింది ఆరడుగుల పరుపైనా ఆ కాస్త స్థలమేదానికి అక్కరకురావాలా? పిసరంమనవాడి తెల్లటి చొక్కామీద మచ్చ మనవాడి గుండెల్లో కామాక్షి రేపిన మంటలతో ఏర్పడిన మచ్చవలె మెరిసిపోయె! ఇంతకన్నా కోపం రావటాని కేమి కావాలి? వచ్చిన కోపం వదిలించుకునేదెట్లా? ఎవరిమీద తిరగ వేసేటట్లు? ఆ వచ్చిన కామాక్షి తనత్రోవను తను పోయె! ఆ గాలిదేవుడు అసలే కనపడ్డాయే. ఇక మిగిలింది కాకి. కర్మకాలి దానిమీద గురితో మావాడి చేతినుండి వదలబడ్డ గడ్డ మధ్యేమార్గంలో నూటఎనభై డిగ్రీలకోణంలో వెనక్కుతిరిగి వచ్చి, మరలా మనవాడి నూడే కరిచింది. కాకి త్రోవన కాకి హాయిగా ఎగిరిపోయింది. మనిషిలో మడిసిలాగా రెక్కలన్నా లేవాయె. ఇక ఏంచేయాలి? ఏడు పాకటే. పోని అద్దైనా చేద్దామంటే కర్మ— అదీ ఆడవాళ్లకోసం ఆరోశతాబ్దంనుండి రిజర్వు చేయబడె!

పోనియ్ ప్రతీకారం. ఎవరిమీద? కాకిమీదా? ఐతే ఆ కాకిని గుర్తుపట్టేదెలా.? తనకు చిన్నప్పుడు 'కా' భాషఅయితే పట్టుబడిందిగాని కాకిభాష పట్టుబడలేదు. ఆ కాకి కాకపోతే ఇంకొక కాకి అను కున్నా, తను కాకులను ఏంచేయగలడు? లోకులంతా కాకులే అన్నారు వెనుకటికి వాడెవడో.

అస లింతకీ కారణం ఆ కామాక్షి. ఎంత నిర్లక్ష్యం! ఇంతలావు మగవాడిక్కడుంటే వెక్కి రించి పోతుంది! ఏ ప ధైర్యం! ఆవిడగర్వంఅణిచి కుండాఉంటే లాభంలేదు. ఆడపిల్ల ఐపోయింది. లేకపోతే.....

చెప్పటం మరిచాను. మావాడికి కోపంవచ్చి నప్పుడు చిన్నప్పుడు డార్విన్ థియరీ చదివిన







# కలికి కామాక్షి

దగ్గరినుండీ తన పూర్వుల— మన పూర్వుల గుణా లన్నీ వస్తూఉండటం అలవాటైంది. సరిగా వినపడీ వినపడని కిచకిచ ధ్వనులు, మీదపడి ఆ రక్కటం అన్నీ ఆబాపతే.

అనగనగా వెనుకటికొకరోజు ఏమైందంటే— అప్పటికింకా మేమిద్దరం కాలేజీలో చదువుతున్నాము. ఒకేఊరువాళ్లం. పైగా మిత్రులమేమో, ఒక మంచంమీద పడుకోకపోయినా, ఒకే కంచంలో తినక పోయినా ఒకే రూములో, కాలేజీలో ఒకే బెంచి మీద కూర్చుంటూఉండేవాళ్లం. ఉన్నట్లుండి ఒకరోజున సైకాలజీక్లాసులో మావాడి కళ్లెర్ర బడినయ్. ముఖం ఇంత లావైంది. ముక్కు నుండి వేడివేడి సెగలొస్తున్నాయ్. చేతులతోను, కాళ్లతోను నన్ను ఒకటే రక్కుతున్నాడు. నేను ఒక్కసారే 'స్టన్' అయిపోయాను ఏమిటా ఇదని. అసలే సైకాలజీక్లాసు. ఇదేమైనా సైకలాజికల్ ఎఫెక్టా? అమ్మయ్యో! మనవాడికి పిచ్చిఎక్కలేదుకదా! అప్పుడే, నా చేతులనిండా కాళ్లనిండా, పుళ్లుపడ్డాయి. ఇంకా ప్రక్కన కూర్చుంటే చంపేస్తాడేమోనని, లేచి వెనకబెంచీలో కెళ్లి కూర్చున్నాను, ముందు కూర్చుంటే తంతా డేమోననే భయంతో. ఆ పూటే బజారుకు పోయి, ఫుల్‌స్లాక్స్, ప్యాంట్లు కుట్టించుకున్నాను. ఎందుకైనా మంచిది కొంతవరకైనా రక్షణగా ఉంటాయని. మోచేతిమీద ఈ నల్లటి మచ్చ కన బడుతుంది చూశారా అది ఆబాపతే. ఇంతకూ అసలు విషయం చెప్పలేదుగదూ?

క్లాసువదలి బయటకు వచ్చిన తరువాత 'ఏమిట్రా వెధవాయ్ కోతిచేష్టలు నువ్వూను. చూడు ఎట్లా రక్కావో ఏమిటిదంతా ఆవటా' అన్నాను.

వాడంటాడు: 'నువ్వు వెధవవు, నీ అబ్బ వెధవ, నీఅబ్బబ్బ వెధవ, లేకుంటేఆ సులోచనకెంతధైర్యం? నీవంక చూస్తుందీ'' అంటాడు.

అసలు విషయ మేమంటే, బహుచిన్నదే అనుకోండి. ఐనా...మావాడు ఉండిఉండి సులోచన అనే మా క్లాస్‌మేట్‌ను ప్రేమించాడు. అది వన్‌వే ట్రాఫిక్కో, టూవే ట్రాఫిక్కో అప్పటికి ఇప్పటికి కూడ ఆ భగవంతుడికి తప్పితే మరొకరికి తెలియదు. అదలాఉండగా ఆ అమ్మాయి, ఏదీ—ఆ సులోచన, తన సులోచనములనుండి సదా తన్నే చూస్తుందని మావా డనుకొంటుండేవాడు. అనుకోవటమేమిటి! చూస్తే తెలియదా అంటే ఏమో? నామట్టుకు నాకు తెలియదు. నేను చాలామంది మెల్లకన్నులున్న వాళ్లను పరీక్షగా చూశాను కాని ఇప్పటికికూడ వాళ్ళ సరిగ్గా ఎవరివంక చూస్తున్నారో చెప్పలేకుండా ఉన్నాను. ఉండీఉండి ఆవేళ ఆ పిల్ల తన సులోచనాలను నామీదప్రయోగించిందట. అంతవరకు ఆభామ కళ్ల నుండి వెడలుతున్న కరుణకిరణాలతో శీతలం కమ్మిన మావాడివళ్ళు, అది కొంచెం ప్రక్కకు మళ్లే టప్పటికి తన సహజోష్ణాన్ని పొందినదై గతి తప్పి, నాపై విజృంభించింది. అప్పటినుండి మావాడిని ''ఒక్క కంటి''తో ఎప్పుడూ కనిపెడుతూ ఉండే వాడిని ఎందుకైనా మంచిదని.

**అట్లాంటి మావాడిన్ని, ఆ కామాక్షి, తనెంత**

రణంగారి కూతురైతేమాత్రం, వాళ్ళ నాయన ఊరిని రాజులాగా ఎంత ఏలుతుంటేమాత్రం, బొత్తిగా అంత తీసిపారేస్తుందా! తప్పకుండా సాధించితీరవలసిందే. ఎట్లా? ఆఁ. తట్టింది. ఆ కామాక్షినే పెళ్ళిచేసుకుంటే సరి. ఇదీ మావాడి చిన్నబుర్రలో పుట్టిన పెద్ద ఊహ.

మరి పెళ్ళిచేసుకోవాలంటే ఎట్లా? ముందు కామాక్షి, వాళ్ళ నాయన ఒప్పుకోవాలి. తరువాత కదా. అస లింతకూ ఈ విషయం ఎలా సెటిల్ చెయ్యాలి? ఆఁ. చక్కటి ఊహ. తాతతో చెప్తే సరి. తను ఏమి కోరినా కాదనడు. అదే తాత ఇటే వస్తున్నాడే బొజ్జ సవరించుకుంటూ. ఆ ముసిముసి నవ్వులేమిటి, కొంపముంచి తన విషయమంతా ఆయన అప్పుడే పసిగట్టలేదుగదా?

"ఏరా చిట్టీ! ఏమిటి? ఈపూట ఇక్కడ చేరావు, ఆ ముఖం ఏమిటి అలా చిన్నపోయింది. అమావాస్యనాటి అయ్యవారి ముఖంలా."

"హో తాతా, నన్నెప్పుడూ ఇక చిట్టీపొట్టీ అనకు"

"ఏరా! ఏమొచ్చింది? ఈ ఇరవైఏళ్లనుండి అలాగే పిలుస్తుంటే లేని బాధ ఇవ్వాళ ఏమొచ్చిం దోయ్."

"అదికాదు తాత! ఇరవైఏళ్ళనుండి పిలుస్తున్నావంటే ఇదివరకు చిన్నవాడిని. చిట్టీగిట్టీ అన్నా బాగానే ఉంది. మరిప్పుడు పెద్దవాడిని అయ్యానుగదా! అందుకని."

"ఏమిటి, పెద్దవాడవయ్యావురా వెధవాయ్? ఏక్‌దమ్‌ని ఇవ్వాళ ఒక్కరోజే అయ్యావేమిటి? మీ మామను తాటాకులు పట్టుకురమ్మని కబురు చెయ్యనేమిటి?"

"ఛా, ఏమిటి తాతా! పాడుమాటలు నువ్వూనూ. అది సరేగాని నాకు చిన్నసహాయం చెయ్యాలి తాతా."

"ఏమిటోయ్ అది...అరే—అలా సిగ్గుపడతావేం? ఆడపిల్లలాగా....ఆఁ ఆఁ, చెప్పుచెప్పు .... ఏమిటి? కొంపముంచి పెళ్ళిచేసుకొంటావా ఏమిట్రా.... ఆఁ.... ఐతే, ఇంకేం మంచిదే. మీ మామకూడ తొందరపడుతున్నాడు ఈడువచ్చిన పిల్ల నింకా ఎంతకాలము ఇంట్లోపెట్టుకోనని. రేపే ఒక కార్డు ముక్క వ్రాసిపడేస్తాను—వచ్చి మంచిరోజులు చూచి లగ్నంపెట్టించుకెళ్లమని. సరేనా?"

"అదికాదు తాతా."

"అదికాదూ! ఇప్పుడు పెళ్ళా అంటే అవునని తలకాయ ఊపితివిగదోయ్."

"అదికాదు, మామయ్యగారి మంగనుకాదు.... కరణంగారి కామాక్షిని చేసుకొందామని."

"ఏమిటి నీ కేమైనా పిచ్చిఎత్తలేదుగదా? కరణంగారి కామాక్షిని చేసుకుంటావా? వాళ్లకు మనకు ఎట్లాంటి సంబంధముందో తెలిసికూడ? నీకిదేమి పోయేకాలంరా, పిదపకాలం వెధవా అని, వెధవా! సిగ్గులేకుండా ఏమని చెప్తున్నావామాట? ఏదో చదువుకుని మమ్మల్ని ఉద్ధరిస్తావనుకున్నాము. కాని ఇట్లాంటి పిచ్చిపిచ్చివేషాలు వేస్తావనుకొంటే ఆ నెంకడిని మాన్పించి గొడ్లదగ్గర పారవేసే వాడిని. అప్పుడు నీ రోగం శకీమని కుదిరేది..... అది పుట్టినదగ్గరనుండి నీ భార్యగా అనుకుంటుంటే ఇప్పుడు కాదంటే దాన్ని ఎవరు చేసుకోవాలి? మీ మామయ్యకు ముఖమెలా చూపాలి? వాళ్లింకా మన గడపలో అడుగుపెడతారా? ఉన్న బంధువులను దూరంచేసుకొని శత్రువులతో బంధుత్వమేమిట్రా అప్రాచ్యుడా? ఐనా ఆ మంగకన్నా ఈ గంగలో ఏముందనోయ్ దూకదలుచుకొన్నావ్! ఈ కుర్రవేషాలన్నీ మానివేసి చక్కగా మంగను పెళ్లాడి ఒకింటివాడవుగా."

"అదికాదు తాతా, అంత కోప్పడబోకు! మరి నేను ఆ కామాక్షిని ప్రేమించాను."

"ఏమిటీ, ప్రేమించావు! ఏడవలేకపోయావ్! ప్రేమించాడట ! ...ఎవరినడిగి ప్రేమించావు! నా దగ్గర ఇంకా ఈవెధవ వేషాలెయ్యక అవతలికి పో, నే పడుకోవాలిగాని."

ఏంచేస్తాడు మావాడు? ఏడుపుముఖంవేసుకుని నా దగ్గరకు పరుగెత్తుకొచ్చాడు. నే నప్పుడే ఎందుకో వరాండాలోకి వచ్చిచూస్తే వాడు వస్తున్నాడు. ఆ ఆకారం అదీచూచి ఎందుకైనా మంచిదని నేను గబగబా ఇంట్లో జొరబడి తలుపు గడియపెట్టుకొని కిటికీ రెక్కలుమాత్రం తెరచి అట్టిపెట్టాను. వచ్చిరావటంతోనే, 'ఒరేయ్

ఒకావిడ పోలీసులకు ఇలా ఫిర్యాదు చేసింది. "దొంగ మా ఇంట్లో పాలు దొంగిలించుకు పోవడమే కాకుండా, కిందపడిన పాలను వెంటనే తుడిచివేయాలని ఉత్తర్వు రాసి పోయాడు."

మణి, (మద్రాసు.)

వెధవా తలుపు తెరవరా' అన్నాడు. 'నువ్వు చెప్పే దేమిటో బయటనుండి చెప్పిపోరా. నీ వాలకం అదీ చూస్తే భయంగాఉంది' అన్నాను. 'ఏడిశావుగాని నిన్నేమీచేయను. తలుపు తియ్యరా వేధించకు' అన్నాడు. ఎందుకైనా మంచిదని కిటికీలోనుండి కాసిని మంచినీళ్లు గ్లాసుముందు అందించి, మరీ తలుపుతెరిచాను.

మావాడి దగ్గరనుండి అసలు విషయమంతా లాగేటప్పటికి అరగంట పట్టింది. కామాక్షి కన బడిన దగ్గరనుండి కథంతా చెప్పి నువ్వు సహాయంచేసి పుణ్యం కట్టుకోవాలోయ్ అన్నాడు మానవుడు.

సరేనని ఇద్దరం కాఫీత్రాగి కాస్త చల్లగాలిలో కూర్చుని ఆలోచించవచ్చునని తోటలోకి వెళ్లి కూర్చున్నాం. అక్కడజరిగిన కథాక్రమంబెట్టి దనిన.....

"ఐతే కామాక్షిని తప్పకుండా పెళ్లిచేసుకో వలసిందేనంటావు". "అవునురా, కామాక్షిలేనీ నా జీవితమింక కారడవే. లైలాలా పిచ్చివాడినై పోతాను."

"లైలా కాదురా ఫూల్. ఖయస్ — లైలాకా మజ్నూ."

"ఏదో ఒకటి. ఆకార్యం మాత్రం నీచేతిమీద, పోనియ్ మొయ్యలేనంటే తలమీదనైనా వేసుకొనైనా సాధించి తీరాలి. మావాడు, మావాడంటావు ఆ మావాడేమిటో ఇప్పుడు తేల్చు."

"ఆఁ తేల్చుతానుండవోయ్ చపలాయ్ "మూడ్ని" రానాలా."

"మధ్యలో మూఢు లెందుకురా, అసలు ముఖ్యణ్ణి నేనుంటే."

"అందుకే నిన్ను చపలాయంది. చపలాయివే గాకుండా చెమిటాయ్‌గాకూడ ఉన్నావు. నేను "మూడ్" లో అంటే మూఢులంటావేంరా ఫూల్."

"ఒరే! ఇప్పుడు నన్ను నీవేమైనా అను ఒప్పుకుంటాను. ఆ కాస్తపని సాధించావా సరే లేకుంటే నీ డొక్క చీల్చి డోలు కట్టిస్తాను."

"కట్టించి ఊరంతా 'కామాక్షి' 'కామాక్షి' అని వాయిస్తూ తిరుగు. అది సరేగాని ఇంతకూ మీ ఇంట్లో నిన్ను చూచి పడిచచ్చే వారెవ్వరోయ్."

"నే పుట్టినదగ్గరనుండి చూస్తున్నాను. ఒకటి రెండుసార్లు పాకుడుమూలంగా మా బామ్మ బావి దగ్గర నేను చూస్తుండగానే కాలుజారి పడటం తప్ప ఎవ్వరూ చావటంమాత్రము జరుగలేదురా."

"పడిచావటమంటే అదికాదురా నాయనా. కొంచెం ప్రేముగా, ఏదీ నీవు కామాక్షిమీద చూపించే ప్రేమలాటిదిగాదు. కొంచెం లాలనగా, మా నాయనే, మా బాబే, మా చిట్టీఅంటూ తలదువ్వి, అడిగి నప్పుడల్లా ఓరాగి డబ్బుపారేస్తూ, అడగనప్పుడల్లా సున్నుండల డబ్బా నీముందు పడవేసేదెవరూ అని; ఇప్పటికైనా తెలిసిఏడిసిందా."

"ఓ, తెలిసిందిరా మా తాతేమో నన్ను చిట్టీ అంటాడు. ఐనా ఆయన మనకు ఈవిషయంలో ఎలాంటి సహాయం చేయడు. పైగా ముసలి విలన్ అనుకోవచ్చు. ఎటుతిరిగి మాబామ్మకు నేనంటే ఎక్కడలేని అభిమానం. మనం అడగాలేగాని కొండ మీద కోతినైనా తెప్పించిపెడుతుంది."

"వేరే కోతి ఎందుకు? నీ ముందే ఓ అద్దం ముక్క పారేస్తేపోయె! అదటుంచు. ఐతే మీ బామ్మతప్ప మీ ఇంట్లో మనకు సహాయంచేసే వారిక ఎవరూ లేరు. అంతేనా? సరే. మెల్లిగా ఆవిడనే పట్టుకుందాం. అటునుండి నరుక్కు రమ్మన్నారు. అది సరేగాని ఆ కరణంగారికి మీకు ఎప్పటినుండి, ఎందుకు, ఎలా, ఎచ్చట ఈ పోట్లాట ఉద్భవించిందిరా? వాళ్ళు మీరు ఏదో దగ్గరబంధువులేనని వింటూంటా. ఆ చరిత్రఏమో ఏడవ్వోయ్ చపలాయ్."

"చరిత్ర కేముందోయ్, కామాక్షితాత—అంటే ఇప్పటి కరణంగారి తండ్రి మా నాయనమ్మఅన్న. ఆయనకు ఈ కరణంగారొక్కడే కొడుకు. ఆయనకు మా మేనత్తను, ఏది—మంగతల్లిని మొదట్లో ఇవ్వాలనీ, మేనరికం నిలుపుకోవాలనీ అనుకున్నారట. వీళ్ల నిర్ణయాలన్నీ నీళ్లపాలు చేసి ఈ కరణంగారు కామాక్షి - తల్లిని వివాహం చేసుకోవటంతో ఆ ఇంటిమీద కాకి ఈ ఇంటిమీద వాలకుండా వలసివచ్చింది. తర్వాత మా మేనత్తను రామాపురం ఇవ్వటం; ఈ మంగ పుట్టడం, ఆ గంగ పరమ శివుని నెత్తినెక్కినట్లు నా నెత్తినెక్కాలని ప్రయత్నించటం జరిగింది."

"ఐతే భూత, వర్తమాన కాలాలు మనకు అంత అనుకూలంగా లేవన్నమాట. పోనియ్, భవిష్యత్కాలంఐనా మనకు అనుకూలంగా ఉండేటట్లుగా



## పూవు మీ అదృష్టం చెప్పగలదు


మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుననిన్నీ, మీ సరియైన దర్యాప్తుసురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీల గాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-25 న. పై.లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. Dev Dutt Shastri, Raj Jyothishi (W. P.) JULLUNDUR CITY.



## హుషారైన పాపలకు
## భేషైన చేనేత వస్త్రాలు



పిల్లలు తొడుగుకొనే ఉడుపులు—ఫ్రాక్‌లు, గౌనులు, షర్టులు, బుష్‌షర్టులు మున్నగువాటికి అందంగాను, నదరుగాను వుండేవి చేనేత వస్త్రాలకు మించినవి లేవు. అవి చిరకాలం మన్నికకలిగి వుండడమే గాక, చౌకగా లభ్యంకాగలవు కూడా.

చీరెలు, చోళీలు పట్టువిగాని నూలువిగాని నదరుగా వుండి, రంగుల వన్నెలీనుతూ, చూస్తేనే మురిపించేటట్టు వుండేవి దేశంలోని అన్ని ప్రాంతాలనుంచి వచ్చినవి కలవు. కుటుంబంలోని వారి అందరికి కావలసినవాటిని ఏరుకొని తీసుకోవచ్చు.

ఈ క్రిందిచోట్లకూడా కలవు:
221, డాక్టర్ దాదాభాయ్ నౌరోజీ రోడ్, బొంబాయి-1
2, లిండ్‌సే స్ట్రీట్, కలకత్తా-16
8-ఎ, కానాట్ ప్లేస్, న్యూఢిల్లీ

హాండ్‌లూమ్ హౌస్
9, రతన్ బజార్, మద్రాసు-3
ఫోన్ : షోరూమ్ : 33405

DS/HH/8 TE

హెడ్ ఆఫీసు:
ఆల్ ఇండియా హాండ్‌లూమ్ ఫాబ్రిక్స్ మార్కెటింగ్ కో-ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్, బొంబాయి-1.


# కలికి కామాక్షి

చూసుకుందాం. ఏమంటావు?"

"నా ఏడుపంతా ఆదేగదా. ఆ భూతాలు, గీతాలు, అన్నీ పోనీయ్. నన్నూ కామాక్షిని ఒకింటివాళ్లను చెయ్యి."

"మరి ఆ మంగను ఏం చేద్దాం? ఆవిడవిషయం కూడ ఆలోచించాలిగదా? ఏకపాత్రాభినయంతో కుదిరేదిగాదు ఈ నాటకం. ద్విపాత్రాభినయం చేయవలసిందే."

"ఐతే ఒక పని చేద్దాంరా. నువ్వేల మంగ నెందుకు చేసుకోకూడదు? నేనంటే నువ్వు ఒప్పుకోకపోవచ్చును గాని ఆ మంగ ఒప్పుల కుప్పోయ్. నే నీ కామాక్షిని గనుక చూడకుండాఉంటే తప్పకుండా మంగ మెళ్లో మంగళసూత్రము కట్టేవాడిని. ఏం చేస్తాం? ఆ ఛాన్సు నీకోసం కాచుక్కూర్చున్నట్లుంది."

"ఏమిట్రోయ్, అప్పుడే ఈ కామాక్షి కరగ్రహణం నువ్వు చేసినట్లు, ఆ మంగ నాకోసం మంకుపట్టు పట్టుకుని కూర్చున్నట్లు చెపుతావు. అయినా నీకు వద్దుగనుక నేను చేసుకోవాలి. సరే మిత్రధర్మం గనుక నేను ఒప్పుకొంటాను. మీ మేనత్త, వాళ్లంతా దీనికి ఒప్పుకొంటారని నమ్మకమేమిటి? నువ్వు అయితే సవర్‌వట్నా చాల తేలికగానే ఎటుతిరిగి నీ కవసరంలేదుగనుక — ట్రాన్స్‌ఫర్ చేశావనుకో, అసలు నీకు ఆ సవర్ ఆఫర్‌చేసినవాళ్లు అది నా చేతుల్లో పడడానికి ఒప్పుకోవాలా?"

"అదంతా నేను చూచుకొంటానుగాని నాకు ముందు ఈ గండంగడచి బయట పడేటట్లు చూడు."

"సరే నువ్వు వేరే చెప్పాలా, మంత్రసాని పని ఒప్పుకున్నతరువాత...అన్నారు."

మావాడి ఇంట్లో వాళ్ల నాయనమ్మతప్ప ఎవ్వరూ ఇంట్లోఉండని సమయం ఒకటుంది—అదే సాయంత్రం 5—30 నుండి 7—00 వరకు. ఆ సమయం చూసి ఇద్దరం వాళ్లఇంట్లో జొరబడ్డాం. ఆ బామ్మగారు అల్పసంతోషి ఏమో ఒక్కసారి రెండు నమస్కారబాణాలు తగిలేటప్పటికి పాపం ఉక్కిరిబిక్కిరి ఐపోయింది.

"ఏమిట్రా వెధవాయిలు ఇద్దరు చూడ ముచ్చటగా జంటగా కలసివచ్చారు."

"అవును బామ్మగారు! నీ ఈ మనుమలిద్దరూ కలిసివస్తేనే ఇంత ముచ్చటగాఉంటే, వీళ్లిద్దరికితోడు మరిద్దరు మనుమరాళ్లునూ కలిసి రెండు జంటలుగా వచ్చి జాయింట్‌గా నీకు నమస్కరిస్తే ఎంత ముచ్చటగా ఉంటుందో ఆలోచించండి" అన్నాను.

ఆవిడకు మా ఊహ తెలిసిపోయినట్లుంది: 'ఏమిట్రా పిచ్చినన్నాసులు! అసలు విషయం చెప్పండి' అన్నారు. పాడింది పాడరా, పాచిపళ్లదాసుడా అని మళ్లీ విషయమంతా ఏకరువు పెట్టి, విషయంలో ఆవిడ సారథ్యంవహించి అలనాడు శ్రీకృష్ణ పరమాత్మ పాండవమధ్యముణ్ని బయట పడవేసినట్లు మమ్మల్ను ఆ, ఆ ఇళ్లల్లో పడవేసి 'సారీ', ఆ ఆ, పిల్లలను మా, మా. ఇళ్లల్లో పడవేసి పుణ్యంకట్టుకోమని ప్రార్థించాము. సరే. బామ్మగారు ఓ పదినిముషాలు దీర్ఘంగా ఆలోచించి, "మీ

ముచ్చట్లు తీర్చేబాధ్యత నాది. మీరు నిశ్చింతగా ఉండండి. ఈ పైసలు తీసుకొని ఏ పాడుసినిమా అయినా చూచి రండి" అని నాలుగు డబ్బులుకూడా ఇచ్చి మరీ పంపారు.

తరువాత అమావాస్య గడచి పూర్ణిమ దగ్గర పడుతూ ఉండగా మావాడి ముత్తాతగారి తద్దినం వచ్చింది. అదెప్పుడూ పెద్ద దర్జాగా జరిపించడం మావాడి తాతగారికి గర్వకారణం. కనీసం ఐదు వందల విస్తళ్లన్నా లేవందే (మనుష్యులే సుమండీ) ఆయన తండ్రిగారి ఆత్మసంగతి దేవు డెరుగు, ఈయన ఆత్మ ఘోషిస్తుంది ముందు.

ఆనాడు యథా విధిగా అందరూ వచ్చారు. చుట్టాలు, పక్కాలు, ప్రక్కవాళ్ళు, తదితరులు అనుకోకుండా కరణంగారుకూడ వచ్చేటప్పటికి వాళ్లతో మేముకూడా కాసేపలా గ్రుడ్లు మిటకరించి చూడవలసివచ్చింది. సరే ఇంటికి వచ్చినవాళ్లను పలకరించి మర్యాద చేయక తప్పదు. అదీ మావాడి తాతలాంటి ఉత్తముడు ఇంటికి వచ్చిన అతిథిని అవమానించ లేడు లోపల ఎంత కోపమున్నా.

"ఓహో, కరణంగారా, రండి రండి. ఇలా దయచేయండి. మా గృహం పావనమైంది." అంటూ తాతగా రాయన నాహ్వానించాడు. ఆయన మాత్రం తక్కువతిన్నాడా (అప్పుడింకా భోజనాలు కాలేదనుకోండి ఇదివరకు సంగతి), "ఆఁ ఎంత కరణాన్నైనా, నీ అల్లుడి నేగదా మావా" అంటూ చల్లగా ఒక్కచురక అంటించాడు. మాకు మటుకు ప్రస్తుతానికి వాతావరణం చల్లగా ఉన్నా ఉండి ఉండి ఒక్కసారి ఎప్పుడు రాజుకొంటుందో అని భయంగానే ఉన్నది.

ఇంతలోకే లోపల విస్తళ్లవగ్గిరా వేసి వచ్చి లోపల కూర్చోమని ఆహ్వానం వచ్చింది. ఎందుకైనా మంచిది, ఎటుపోయి ఎటువచ్చినా ఒకమూల పడి ఉండటం ఉత్తమమని మానాడు, నేను ఒకమూల కూర్చున్నాం. ఏదైనా కోపంవచ్చి తాతగారు కళ్ళెర్ర చేశాడంటే ఎదురుగా మేముంటే అలనాడా మద నయ్య—మన్మైనట్లు, మేముకూడ మసి గావల సిందే. అందులోను కరణంగా రాయన ప్రక్కనే కూర్చున్నాడు; ఏమి జరుగుతుందో ఏమో ఎలా చెప్పగలం!

అంతా అప్పటికే ప్రొద్దు తిరిగిపోవటంవలన అవురావురుమంటున్న పొట్టలకు మేతపెడుతున్నారు. అదేమో కరణంగారుమాత్రం అలాగే కూర్చున్నారు నిశ్చలంగా. అదిచూచిన తాతగారు "ఏమిట్రా అలాగే కూర్చున్నావు, కానీయి, ఇంకా ఏమైనా కావాలా" అన్నారు.

"ఇంకేం అవసరంలేదు."

'మరి నన్నల్లరిపాలు చేయాలని వచ్చావా?"

"లేదు. కాని నువ్వు ఒక మాటిస్తేగాని నేను విస్తరి ముట్టనీపూట."

"సరే ఈ ఇంటికి వచ్చిన అతిథి ఇంతవరకు తినకుండా పోలేదు. అదీ విస్తరిదగ్గర కూర్చున్న వ్యక్తి తినకుండా లేచిపోతే సహించలే దీ ఘటం. కానియ్, నీకేం కావాలో అడుగు, నా శక్తిసామర్థ్యాలలో ఉన్నంతవరకు తప్పకుండా తీరుస్తాను.... ఊ, సందేహ మెందుకు? చల్లకు వచ్చి ముంత దాయ వలసిన అవసరము ఇక్కడేమి లేదు....ఏం, ఇంకా అనుమానిస్తావు? మాటతప్పుతానేమోననా! అదీ నీకే చెల్లుతుందిగాని మా ఇంటా వంటా లేదు. నీ వేమడిగినా తప్పకుండా తీరుస్తాను. ఇంక సందేహ మెందుకు? అడుగు."

"అదికాదు మామా! నీవు మాటతప్పుతావని కాదు. నీకు కోపం వస్తుందేమోనని చూస్తున్నాను. ఐనా తప్పదు. నీ మనుమడికి మా కామాక్షిని చేసుకొని, దూరమైన మన కుటుంబాలను రెంటిని ఏకం చెయ్యి మామా!"

"ఆఁ. ఇదా నీ కుట్ర? ఇట్లా నన్ను సాధిద్దామనుకున్నావు! ఒకనాడు కూతురు నిస్తానని నీ ఇంటిచుట్టూ తిరిగితే నా ముఖమైనా చూశావు గాదు. ఏ ముఖంపెట్టుకొని ఆ మాట అంటున్నావు చెప్పు. పైగా నేను వాడికి మంగను చేసుకొంటానని వాళ్లకు ముందే మాట ఇచ్చాను. ఎట్లాగైనా నన్ను మాటతప్పినవా డనిపించాలనేగా నీ ప్రయత్నం. నేను నీకేమి అపకారం చేశానని నన్నిట్లా బాధిస్తున్నావు" అన్నారు తాతగారు పాపం గద్గదితమైన కంఠంతో.

"లేదు, మామా! నిన్ను బాధించాలని నా కేమిలేదు. వాళ్లిద్దరు ప్రేమించుకొన్నారు. పెళ్లిచేసుకోవాలనుకొన్నారు. ఆ చిన్నవాళ్ల ముచ్చట తీర్చుదామనే నా ఆశ. ఆనాడు నీ వన్నమాటలతో మరలా నీ గుమ్మం ఈ జన్మలో త్రొక్కకూడదనుకొన్న నేనే పిల్లల ముచ్చట, ముద్దు తీర్చటానికి ఇక్కడ అవమానాలపాలైనా సరే అని వచ్చాను. ఇక నీ ఇష్టం. పాలముంచినా నీళ్లముంచినా నీదే భారం."

"మరి మంగ తల్లిదండ్రులకు నే నిదివరకే మాట ఇచ్చాను. వాళ్లను ఏమి చేయను?"

"ఎందుకు, మంగకు ఇదివరకే ఇంకొక ముచ్చును చూచిపెట్టాను. వాడే ఆమూల కూర్చున్నాడు ముంగిలాగా నాడు. దీనికి వాడి తల్లిదండ్రులు, మంగ, అమ్మాయి, అల్లుడుకూడ ఇష్టపడ్డారు. మీ రేమంటారో చూస్తున్నాం. మీరు ఒప్పుకొంటే రెండు పెండ్లిండ్లూ ఒకే లగ్నంలో ఇక్కడే జరిపిద్దాం." అంది మా మంచి బామ్మగారు.

"ఆఁ, అయితే మీరందరూ కలిసి ఆడిన నాటకమా ఇదంతా. సరే మీ అందరకూ ఇష్టమైన దానిని నేనుమాత్ర మెందుకు కాదనాలి. ఆ కామాక్షి మాత్రం నా మనుమరాలుగాదూ! నీమాటే చెల్లించుకొన్నావు లేవయ్యా అల్లుడా! కానియ్. కాని ఒకటిమాత్రం గుర్తించుకో. మావాడికి లాంఛనాలు అని ఏమి తక్కువ జరిపినా ఊరుకొనేదిలేదు. మీ తాత అమాయకుణ్ణి గదా అని అప్పుడు ఈ మొద్దుని నాకంటగట్టి ఊరికే పంపాడు. ఇప్పుడుమాత్రం నీవుకూడా అలా తప్పుకుందామనుకుంటే వీలుపడదు తెలిసిందా."

"నా దంతా నీది కాదా మామా. నీ ఇష్టమొచ్చినట్లు జరిపించుకో.

సర్వాభరణ శోభితయై సిగ్గుపడుతూ గదిలో అడుగుపెట్టిన ఆ కలికి — కామాక్షి బాపటు తన నొకప్పుడు వెక్కిరించటానికి సహాయపడ్డ ఆ అధరాలపై ప్రతీకారం తీర్చుకున్నాడు మావాడు. ★


**ఆదాయము కావాలంటే**



ఇంటిలోనే కుట్టు పని నేర్చి మీ సొమ్ము ఆదా చేయండి. నేర్చుకొనుటకు ప్రత్యేక గ్రంథం—అందరు టైలర్లే రు. 5/- 266 పే. 180 బొమ్మలు, అందమైన పుల్ క్యాలికో బైండు. బిడాయింపు రు. 3–50. కత్తిరింపులు రు. 1/-. రహస్య బోధిని రు. 0–62. ఈ 4 తెలుగు. వి. పి. అదనము. జి. పున్నారావుచౌదరి, మోపర్రు, తెనాలి తా.

**క్యాలెండర్లు**

నాణ్యమైన ఫోటో ఆఫ్‌సెట్ క్యాలండర్లకు మమ్ము సంప్రదించండి. క్యాలండరు బొమ్మలను క్యాలెండరు మ్యాను ఫాక్చర్లకు, ప్రింటర్లకు ప్రత్యేక ధరలకు సప్లయి చేయుదుము.

మంచికమీషనుపై పని చేయుటకు సమర్థులైన ఏజంట్లు కావలెను. వ్రాయండి.

**AJANTA ARTCALENDAR Mfg.Co**
*P. B. 255, MADRAS—1.*
or P. B 962, Calcutta-1.

**నారసింహ లేహ్యం**

బంగారు చేరినది. మేహము, నిస్సత్తువను హరించి వీర్యవృద్ధి, బలము, రక్తవృద్ధిని కలిగించును. 20తు.డబ్బి రు. 3–50

**రోజాపుష్ప లేహ్యము**

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1–4–0; పోస్టేజి రు. 1–1–0. మా క్యాటలాగు ఉచితం.

పి. సి. ఏ. అండ్ కో.,
ఆయుర్వేద సమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా

**నెలకు రు. 200 సంపాదించండి**

డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ గైడ్ ఫ్రీ హాండ్ డ్రాయింగ్, స్టెన్సిల్, కలర్ స్కీముతో పెయింటింగ్ వర్కు నేర్చుకోడానికి 352 బొమ్మలతో పూర్తి గైడు ధర రు.6—దీనితో మీరు మంచి డ్రాఫ్ట్స్‌మన్ డ్రాయింగు మాస్టరు, పెయింటరు డిజైనరు, ఆర్టిస్టు కావచ్చును. ఎంబ్రాయిడరీ డిజైను బుక్కు 250 డిజైనులతో ధర రు. 5.

వివాహ జీవితం: 88 చిత్రపటములతో. ధర రు.5.

ప్రతి పుస్తకమునకు పోస్టేజి రు. 1 అదనం.

VANDANA BOOK DEPOT.,
(AP-5) Rafatganj, Aligarh (U.P.)